31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 16 డిసెంబర్ 2025 పేజీలు : 8

## రాష్ట్ర ఏర్పాటులో మధుయాష్కి గౌడ్ పాత్ర కీలకం

**మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 15 :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మధుయాష్కి గౌడ్ పాత్ర కీలకం అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ జన్మదిన వేడుకలను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి, డీ సీ సీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, మధు యాష్కీ గౌడ్కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ పిసిసి ప్రచార కమిటీ చైర్మన్గా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ను బలోపేతం చేయడంలో మధుయాష్ కి గౌడ్ కీలకపాత్ర -2లో

## హుజురాబాద్ నియోజకవర్గంలో..

# నాలుగు మండలాల్లో రేపే పోలింగ్

- నాలుగు మండలాల్లో రేపే పోలింగ్
- ఎన్నికలకు అధికార యంత్రాంగం సన్నద్ధం
- కమలాపూర్లో ఆధిపత్యం ప్రదర్శించిన గులాబీ
- హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాల్లో జరగనున్న పోలింగ్
- మూడోవిడతలో అధిపత్యంకోసం బిఆర్ ఎస్, కాంగ్రెస్, బిజెపి యత్నాలు



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ :** హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాల్లో గ్రామపంచాయతీ ఎన్నికల చివరి విడత పోలింగ్ లో భాగంగా ఈనెల 17 న పోలింగ్ జరగనుంది. జమ్మికుంట మండలంలోని 20 గ్రామాల్లో, ఇల్లందకుంట 18 గ్రామాల్లో, హుజురాబాద్ మండలంలోని 20 గ్రామాల్లో, వీణవంక మండలంలోని 26 గ్రామాల్లో మొత్తం 84 గ్రామాల్లో పోలింగ్ బుధవారం జరగనుంది. నియోజకవర్గంలోని హనుమకొండ జిల్లా పరిధిలోని కమలాపూర్ మండలంలో ఈనెల 11 న మొదటి విడత పోలింగ్ జరిగింది. ఐతే కమలాపూర్ మండలంలో కాంగ్రెస్, బీజేపీల కంటే ఎక్కువ సీట్లు బి ఆర్ ఎస్ పొందగలిగింది. ఐతే హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లంద కుంట, వీణవంక మండలాల్లో ఫలితాలు ఏవిధంగా ఉంటాయన్నదానిపై ఉత్కంఠ నెలకొంది. బి ఆర్ ఎస్, కాంగ్రెస్, బి జె పి పార్టీలు పంచాయతీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ పంచాయతీ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పాడి కౌశిక్ రెడ్డికి వీణవంక సొంత మండలం కావడం, ప్రణవ్‌కు హుజురాబాద్ మండలం సొంత మండలం కావడంతో వారు ప్రతిష్టాత్మకంగా ప్రకారం చేస్తున్నారు. అభ్యర్థులకు ఎంపిక చేసి గ్రామాల్లో నేతలను సమన్వయం చేసే ప్రయత్నం చేసారు. మూడో విడత జరిగే పోలింగ్ లో ప్రభావం చూపాల ని భావిస్తున్నారు. ఇదిలాఉంటే.. బీజేపీ లో కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ వర్గాల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. కాగా అధికార యంత్రాంగం ఎన్నికలకు సర్వం సిద్ధం చేసింది. పోలీసు యంత్రాంగం భద్రతా పర్యవేక్షిస్తోంది. ఎన్నికల సిబ్బంది నేడు (మంగళవారం) పోలింగ్ సామగ్రితో గ్రామాలకు వెళ్లనున్నారు. కాగా బుధవారం పోలింగ్, కౌంటింగ్ వెలువడి ఫలితాలు వెలువడనున్నాయి.

## ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్
- ఎన్నికల నిర్వహణపై అధికారులతో సమీక్ష



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 15 :** మూడవ విడత జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు మూడవ ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ బి. రాజ గౌడ్, ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ జి. రమేష్, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు 1306(పీవో- ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ), ఇతర పోలింగ్ అధికారులు1706 (ఏపివో )లను మూడవ విడత కొరకు కేటాయించినట్లు తెలిపారు. నియమించిన ఎన్నికల సిబ్బంది ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే 6 మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా నోడల్ అధికారులు మదన్మోహన్, రేవంత్ వివరించారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల

# జోలికి వస్తే ఊరుకునే లేదు

- బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రమేష్ని గెలిపించండి
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 15:** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేలేదని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం వీణవంక మండలం నర్సింగాపూర్, గ్రామంలో జడల రమేష్ మద్దతుగా బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజల కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాన్ని గతంలో సర్పంచిగా ఉన్నప్పుడు జడల రమేష్ కెసిఆర్ ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి చేశారు. ఇప్పుడు మళ్లీ మీ ముందుకి వస్తున్నాడు బ్యాటు గుర్తుపై ఓటు వేసి రమేష్ ను భారీ మెజార్టీతో గెలిపించండి అని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలో కొంతమంది బి ఆర్ఎస్ కార్యకర్తలు ఫోన్ చేసి బెదిస్తున్నారని నా వద్దకు సమాచారం వచ్చింది. బిడ్డ బిఆర్ఎస్ కార్యకర్త జోలికి వస్తే ఎవరిని వదిలిపెట్ట అని హెచ్చరించారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే ఎవరిని వదిలి పెట్టేది లేదని జాగ్రత్త అని అన్నారు. కార్యకర్తల వెనుక ఉంది కౌశిక్ రెడ్డి అది గుర్తుంచుకోండి. రాజకీయాలు రాజకీయంగా చేయాలి గానీ చిల్లర రాజకీయాలు చేస్తే ఊరుకునేలేదని అన్నారు.

## రాష్ట్ర ఏర్పాటులో మధుయాష్కి గౌడ్ పాత్ర కీలకం

**మొదటి పేజీ తరువాయి...**పోషించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడిగా పార్లమెంటులో తెలంగాణ అంశాన్ని చర్చకు లేవనెత్తి తెలంగాణ ఆవశ్యకతను చాటి చెప్పారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం యావత్ తెలంగాణ సమాజాన్ని ఏకీకృతం చేసి ఉద్యమంలో భాగస్వాములను చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం వివిధ పార్టీలను ఒప్పించడంతోపాటు సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను వివరించి రాష్ట్ర ఏర్పాటులో మధుయాష్కి గౌడ్ ఎనలేని పాత్ర పోషించారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో మధుయాష్కి గౌడ్ కాంగ్రెస్ పార్టీని జాతీయ స్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు.నిరుపేదల హక్కుల కల్పన కోసం కామారెడ్డి డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ పేర్కొన్న 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం కృషి తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ శాసన మండల తీర్మానం చేసి రిజర్వేషన్ అమలు కోసం కృషి చేసింది.బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం పార్లమెంటులో చర్చించి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బలహీన వర్గాల హక్కుల కల్పన కోసం అందరు కృషి చేయాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పక్షపాతి అన్నారు.సామాజిక వెనుకబాటుతనాన్ని పరిగణలోకి తీసుకుంటూ నిరుపేద వర్గాలకు అండగా నిలుస్తున్నది కాంగ్రెస్ పార్టీబడుగు బలహీన వర్గాల కోసం మధుయాష్కి గౌడ్ చేస్తున్న కృషికి అండగా నిలుస్తామని జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లాకు మధు యాష్కీగౌడ్ పార్లమెంటు సభ్యుడిగా చేసిన సేవలు అభినందనీయమని కొనియాడారు.

## మూడవ విడుత ఎన్నికలు జరిగే మండలాలలో 163 బిఎన్ఎస్ఎస్ అమలు

### -రామగుండం సిపి అంబర్ కిషోర్ జు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 15.:**రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి లో ఈనెల 17- నాడు గ్రామ పంచాయతీ ఎన్నికలు ఫేజ్- సందర్భంగా ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ ఉత్తర్వులు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా జారీ చేశారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మూడవ విడత సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల మండలాలలో మంచిర్యాల జోన్ పరిధిలో భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి మండలాలలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి పైన తెలియజేసిన ప్రాంతాలలో సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలులో ఉంటుంది.రామగుండం కమిషనరేట్ పరిధిలో 5 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రజలు గుమిగూడకూడదని, సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే చట్టబద్ధమైన సమావేశాన్ని నిర్వహించాలి. ఇట్టి ఉత్తర్వులు 15.12.2025 సాయంత్రం 05:00 గంటల నుండి 17.12.2025 ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయి ఫలితాలు వెల్లడి వరకు అమలులో ఉంటుంది. ఆదేశాలను ఉల్లంఘిస్తేచర్యలు తీసుకోబడునని తెలిపారు.

# 16 నుంచి ధనుర్మాస పూజలు ప్రారంభం

గోదావరీ తీరస్థ ప్రాచీన పుణ్య తీరమైన ధర్మపురి క్షేత్రం ధనుర్మాస ఉత్సవ వేడుకలకు వేదిక అయింది. దేవస్థానంలో ఉగ్ర, యోగానంద లక్ష్మీ సమేత నరసింహ, శ్రీ వేంకటేశ్వర దేవాలయాలతో పాటు గోదావరీ తీరస్త శ్రీరామాలయం, సంతోషి మాత, సాయి బాలాజీ మందిరాలలో ఈ నెల 16వ తేదీ నుండి జనవరి 14వరకు నెల రోజుల పాటు నిర్వహించనున్న ధనుర్మాస ప్రత్యేక ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు గావిస్తున్నారు. చైత్ర, వైశాఖ మాసములు, పాడ్యమి, విదియాది తిథులను చాంద్ర మానమును అనుసరించి లెక్కించడం జరుగుతుంది. ఔత్తరాహికులు బార్హస్పత్య మానమును అనుసరిస్తే, దక్షిణాత్యులు సౌర మానమును పాటించడం పరిపాటి. సూర్యోదయాస్తమయాదులు సౌర మానమునకు ఆధారములు. సూర్యుడు ఒక్కొక్క రాశిలో ప్రవేశించి, ఉండు నెల రోజులు అయా మాసములుగా గుర్తించ బడినవి. ఒక్కొక్క మాసము ఒక్కొక్క సంక్రాంతిగా చెప్పబడు చున్నది. నాగర ఖండ ప్రమాణము గానే మకర సంక్రాంతి (జనవరి 14) మొదలు కొని కర్కాటక సంక్రాంతి (జూలై 10) వరకు ఉత్తరాయణము, తదాది మరల మకర సంక్రాంతి వరకు దక్షిణాయనముగా చెప్ప బడింది. ఇది మానవులు అనుసరించు కాలము కాగా, మానవులకు ఒక సంవత్సర ప్రమాణ కాలము దేవతలకు ఒక అహెూరాత్రమైన దివసముగా పేర్కొన బడినది. అందున ఉత్తరాయణము దినము కాగా, దక్షిణాయణము రాత్రి భాగమగుచున్నది. ధనుస్సంక్రమణమైన మాసము దేవతలకు ఉష:కాలముగును. అందుకే బ్రాహ్మీ ముహూర్తము నందు



మేల్కొనాలి. అదే ప్రకారం దేవతలకు కూడా ధనుర్మాసం బ్రాహ్మీ ముహూర్త కాల మగు చున్నది. ఇట్టి సమయాన దేవతార్చన చాలా విశిష్టమైనదని స్పష్టమగు చున్నది. ముల్లోకాధిపతి యైన మహా విష్ణువు ఆషాఢము మొదలుకుని కార్తీకము వరకు నిదురించునని అట్టి భగనుని సూర్యుడు ధనుర్రాశి లో ప్రవేశించిన పిదప విష్ణు సంబంధమైన స్తోత్రాలతో మేల్కొలిపి , ఉష: కాల మందు శోడపోపచారములచే పూజించి, ముద్గాన్నము (పులగం), పొంగలి, చక్కెర పొంగలి) నివేదనం చేయాలి. సూర్యోదయం కన్నా ముందే ఉష: కాలమున అరుణోదయ సమయమున విష్ణుమూర్తిని నెల రోజులు పూజించాలని, అరుణోదయము అనగా ఉదయమునకు పూర్వము నాలుగు ఘటియలని, ఒక ఘటియ ఇరువది నాలుగు నిమిషములని, గంటన్నర పూర్వముగా స్కంద పురాణం వివరిస్తున్నది. ఈ నేపధ్యంలో ధర్మపురి క్షేత్ర విష్ణు సంబంధ ఆలయాలలో ఆనాదిగా, ధనుర్మాస ప్రత్యేక కార్యక్రమాలు ఆచరించడం సత్సంప్రదాయంగా మారింది. నెల రోజుల పాటు ఉదయాత్పూర్వం వివిధ ఆలయాలలో అభిషేకాలు, అర్చనలు, పూజలు, నిత్య కళ్యాణ సేవలను నిర్వహించేందుకు వలసిన ఏర్పాటును గానిస్తున్నారు. డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి తదితర ఉత్సవాలు, రంగ నాథుల కళ్యాణాది కార్యక్రమాలను ఘనంగా నిర్వహించ నున్నారు.

**సీతారామాలయంలో వేడుకలు**

సనాతన సాంప్రదాయాల సిరియైన గోదావరి తీరాన ధర్మపురి క్షేత్రంలో డిసెంబర్ 16వ తేదీ నుండి జనవరి 14వ తేదీ వరకు నెల రోజుల పాటు నిర్వహించనున్న ధనుర్మాసోత్సవ వేడుకల కోసం గోదావరి నది తీరాన వెలసిన శ్రీరామాలయంలో ప్రత్యేక ఏర్పాటు గావించారు. దక్షిణాభిముఖియై ప్రవహిస్తూ, విశేష ప్రాధాన్యతను సంతరించుకున్న పరమ పావనమైన గోదావరి నది తీరాన వెలసిన క్షేత్రంలోని అతి ప్రాచీన రామాలయంలో ధనుర్మాస ఉత్సవాలను ఏటా ఘనంగా నిర్వహిస్తున్న క్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లను గావించడంలో నిర్వాహకులు నిరంతర నిమగ్న మైనారు. శ్రీరామాలయంలో దేశంలో వేరెచ్చటా లేని విధంగా, నల్ల శనపు రాతిపై సమంశ పద్ధతిలో చెక్క బడిన శ్రీరామ చంద్ర మూర్తికి మీసాలుండడం ఈ కోవెల విశేషం. పూర్వాభిముఖులైయున్న సీతారామ ఏక శిలా విగ్రహం, ప్రభపై దశావతారాలు, చత్రదారిగా భరతుడు, వింజామర వీస్తూ శత్రుఘ్నుడు, అనంత పద్మనాభ స్వామి, ఇరువురు దేవేరులతో కూడిన వేంకటేశ్వర, శివ పంచాయ తనాలతో శోభిల్లుతున్నది దేవాలయం. సూర్యుడు దనుర్రాశి లో ప్రవేశించి, ధను సంక్రమణం కలుగు తున్నందున, దేవస్థాన పండిత వర్గ నిర్ణయం మేరకు 16వ తేదీ నుండి నెల రోజుల పాటు ఈ ఆలయంలో ఉత్సవాలు నిర్వహించ డానికి వలసిన ఏర్పాట్లు చేశారు. వంశ పారంపర్య అర్చకులు, జ్యోతిష్కులు దివంగత తాడూరి శివ రామయ్య ప్రారంభించి, రాష్ట్ర ఇతర ప్రాంతాలలో పురాణ ప్రవచనాలతో శిష్య సాంప్రదాయాన్ని కలిగిన కీర్తి శేషులు తాడూరి బాలకృష్ణ శాస్త్రి కొన సాగించిన, ఉత్సవాలను ఏటా ఘనంగా సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించడం ఆనవాయితి.

**దేవస్థానం వేళల్లో మార్పులు**

డిసెంబర్ 16న మధ్యాహ్నం ధనుర్మాసం ప్రారంభం కానున్నందున ధర్మపురి క్షేత్రంలో ఈనెల 17వ తేదీ నుండి విష్ణు సంబంధ ఆలయాలలో నెల రోజులపాటు ఉదయాత్పూర్వం నిర్వహించనున్న ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా సంబంధిత ఆలయాల వేళలలో మార్పులు చేయనున్నట్లు చేస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు.మార్గశిర మాసం ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 17వ తేదీ ప్రారంభమై జనవరి14 వరకు ప్రతినిత్యం ఉదయం 3-00 గంటలకు దేవాలయం తెరచి 4-00 గంటలకు అన్ని దేవాలయంలలో అబిషేకం ప్రారంభించబడునని, అలాగే 8-00 గంటలనుండి 2-30 గంటలవరకు అర్చనలు, హారతి టికెట్లు భక్తులకు ఇవ్వబడునని, తిరిగి 4-00 గంటలనుండి రాత్రి 6-00 గంటల వరకు అర్చనలు, హరతి టికెట్స్ భక్తులకు ఇవ్వబడునని తెలిపారు. సాయంత్రం 6-00 గంటలనుండి రాత్రి 7-00 గంటల వరకు స్వామి వారికి ఆరాధన, నివేదన కార్యక్రమంలు చేసి దేవాలయం మూసివేయ బడునని ఈఓ శ్రీనివాస్ వివరించారు.

# శౌర్య పరాక్రమాలకు ప్రతీకలు త్రివిధ దళాలు !

(16 డిసెంబర్ "విజయ్ దివస్" శుభ సందర్భంగా)

1971లో జరిగిన ఇండో-పాక్ యుద్ధంలో భారత త్రివిధ దళాలు గెలుపొందిన శుభ దినంగా 16 డిసెంబర్ రోజున దేశవ్యాప్తంగా "విజయ్ దివస్" వేడుకలను సగర్వంగా, ఘనంగా నిర్వహించుకోవడం ఒక ఆనవాయితీగా వస్తున్నది. బంగ్లాదేశ్ లేదా ఈస్ట్ పాకిస్థాన్ విముక్తి పోరాటంగా 03 డిసెంబర్ 1971న ప్రారంభమైన ఇండియా-పాకిస్థాన్ యుద్ధం13 రోజుల పాటు కొనసాగిన పిదప 16 డిసెంబర్ 1971 రోజున పాకిస్థాన్ ఓటమిని అంగీకరించడంతో బంగ్లాదేశ్ ఒక స్వతంత్ర దేశంగా ఆవిర్భవించడం, ఇండియా త్రివిధ దళాల దెబ్బకు పాకిస్థాన్ లొంగి పోవడం, భారత్‌తో పాటు బంగ్లాదేశ్‌లో విజయోత్సవాలు నిర్వహించడం జరిగింది. నాటి నుండి ప్రతి ఏట మన త్రివిధ దళాల పోరాట పటిమను గుర్తు చేసుకుంటూ నాటి యుద్ధంలో అమరులైన సైనికులకు నివాళులు అర్పించడం, గాయపడిన సైనికులకు కృతజ్ఞతలు తెలియజేయడా సాంప్రదాయంగా వస్తున్నది.

**ఈస్ట్ పాకిస్థాన్, వెస్ట్ పాకిస్థాన్‌లో మధ్య తారస్థాయికి చేరిన విభేదాలు:**

1947లో స్వాతంత్ర్యం పొందిన తర్వాత జరిగిన తీవ్ర పరిణామాల్లో దేశం భారత్, పాకిస్థాన్ అనబడే రెండు ముక్కలుగా విభజించబడడం, విభజన తీవ్ర రక్తపు మరకలతో జరగడం చూసాం. విభజన తర్వాత నూతనంగా ఏర్పడిన పాకిస్థాన్‌లో ఈస్ట్ పాకిస్థాన్ (నేటి బంగ్లాదేశ్), వెస్ట్ పాకిస్థాన్ (నేటి పాకిస్థాన్) అన రెండు ప్రాంతాలు చేరడం జరిగింది. వెస్ట్ పాకిస్థాన్ అణచివేత చర్యలతో ఈస్ట్ పాకిస్థాన్ లేదా బంగ్లాదేశ్ నలిగి పోవడం, రెండు ప్రాంతాల ప్రజల మధ్య తీవ్రమైన విభేదాలు పొడచూపడంతో రెండు ప్రాంతాల మధ్య తీవ్ర ఘర్షణలు కొనసాగడం జరిగింది. నాటి పాకిస్థానీ జనరల్ యేహ్యా ఖాన్ దుందుడుకు చర్యలు, బంగ్లాదేశీయులను అణిచివేత, మహిళల మానభంగాలు, అమానవీయ మారణహెూమంతో రెండు పాకిస్థానీ ప్రాంతాల మధ్య యుద్ధ వాతావరణం పొడచూపడంతో బంగ్లాదేశ్ స్వతంత్రం కోసం యుద్ధం అనివార్యం అయ్యింది. ఈ పోరాటంలో బంగ్లాదేశ్ "ముక్తి బహిణి" దళాల భాగస్వామ్యం కూడా ప్రధానమైనదిగా పేర్కొనబడింది.

**"ఆపరేషన్ ట్రిడెంట్" దెబ్బకు తోక ముడిచిన పాకిస్థాన్:**

బంగ్లాదేశ్ ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా వెస్ట్ పాకిస్థాన్ ప్రభుత్వం పని చేయడంతో "బంగ్లాదేశ్ లేదా ఈస్ట్ పాకిస్థాన్"లో తమ స్వతంత్రం కోసం "బంగ్లా విముక్తి" పోరాటాలు ఎగిసిపడడం, దానికి నాటి ఇందిరాగాంధీ నేతృత్వపు భారత ప్రభుత్వం కూడా సహకరించడం గమనించాం. 03 డిసెంబర్ 1971 రోజున భారత్‌పై పాకిస్థానీ ఏయిర్ ఫోర్స్ దాడులు జరపడంతో ఇండియా, పాకిస్థాన్‌లో మధ్య యుద్ధం ప్రారంభం అయ్యింది. దీనికి బదులుగా భారత త్రివిధ దళాలు, ముఖ్యంగా భారత నావికా దళం 04 డిసెంబర్ 1971న నిర్వహించిన "ఆపరేషన్ ట్రిడెంట్" జవాబుతో కరాచీ పోర్ట్ నామరూపాలు లేకుండా పోవడంతో పాకిస్థాన్ బిత్తరపోవడం, భారత్ తన ప్రతాపాన్ని పాక్‌కు రుచి చూపడం గత ఘన చరిత్రగా నిలిచిపోయింది. 14 డిసెంబర్ 1971 రోజున ఈస్ట్ పాకిస్థాన్ గవర్నర్ ఇంటిపై భారత ఏయిర్ ఫోర్స్ దాడులు చేయడంతో ఖంగుతిన్న పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి బంగ్లాదేశ్ ఏర్పడడానికి అంగీకరించడం, 16 డిసెంబర్‌న పాకిస్థానీ జనరల్ ఏ ఏ కె నాజియా నేతృత్వంలో 93,000 పాకిస్థానీ సైన్యం లొంగి పోవడంతో, పాకిస్థానీ కంబంధహస్తాల నుంచి బంగ్లాదేశ్ లేదా ఈస్ట్ పాకిస్థాన్ స్వేచ్ఛను పొందిన ఫలితంగా మరో కొత్త దేశంగా బంగ్లాదేశ్ ఆవిర్భవించడం జరిగిపోయింది.

**ఇండో-పాక్ యుద్ధంలో ప్రాణ నష్టం:**

భారత జనరల్ సామ్ మనేక్‌షా నేతృత్వంలో సాధించిన విజయంలో పాటు 3,000 మంది వరకు భారత సైనికులు ప్రాణాలు కోల్పోవడం, 9,851 మంది వరకు గాయపడడం విచారకరం. పాకిస్థాన్ సైన్యంలో 8,000లకు పైగా మరణాలు, 25,000ల వరకు సైనికులు గాయపడడం జరిగింది. తొమ్మిది నెలలుగా జరిగిన ఈస్ట్, వెస్ట్ పాకిస్థాన్ పోరాటంలో పాకిస్థానీ అనుకూల, వ్యతిరేక దళాల మధ్య జరిగిన పోరులో 3 లక్షల నుంచి 3 మిలియన్ల వరకు సాధారణ ప్రజలు/సైనికులు మరణించడం, అనేక మంది మహిళలు మానభంగం చేయబడడం లాంటి అమానవీయ ఘటనలు చోటు చేసుకోవడం వెస్ట్ పాకిస్థానీ ప్రభుత్వ పెద్దల ఫలితమే అని అర్థం చేసుకోవాలి. భారత త్రివిధ దళాలు అర్జించి పెట్టిన ఈ ఘన విజయాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఏట 16 డిసెంబర్ రోజున "విజయ్ దివస్" నిర్వహించుకోవడం, ప్రాణత్యాగం చేసిన సైనికులకు నివాళులు అర్పించడం, గాయపడిన సైనికులకు చేయూతను అందించడం జరుగుతున్నది.

**-డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# స్వాతంత్ర పోరాటంలో వల్లభాయి పాత్ర కీలకం

**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 15 :** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని సందర్భంగా సోమవారం భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ కొత్త బస్టాండ్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద మౌనం పాటించి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు, ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, సమరసత వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్ల గంగాధర్ లు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్



భారత స్వాతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషించారని, స్వాతంత్ర్య భారతదేశానికి మొట్టమొదటి ఉప ప్రధాని, హోం మంత్రిగా కూడా పనిచేశారని, 560 కి పైగా స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి దేశ సమైక్యతకు కృషి చేశారని, నిజాం నిరంకుశ పరిపాలన నుండి హైదరాబాద్ సంస్థానానికి విముక్తి కూడా కల్పించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్య దర్శి సింగం గంగాధర్, ఉపాధ్యక్షుడు వేములు పోచమల్లు, కొత్తకొండ బాలన్న,అనుమల భుజంగం,వేముల శంకర్, రామచంద్రం,వీరన్న, ఎడమల వెంకట్ రెడ్డి, కె ఆర్ కృష్ణ, చిలుక రాజన్న, బొందుకూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వేములకుర్తిలో అయ్యప్ప పడిపూజ

**-స్వామివారికి పంచామృత అభిషేకాలు**
**-భజన సంకీర్తనలు, వేటతుల్లి ఆట ఆడిన అయ్యప్పలు**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం డిసెంబర్ (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో న్యావనంది వినోద్ కత్తిస్వామి,న్యావనంది నవిన్ ల స్వగృహంలో సోమవారం మెట్ పల్లి పటణ అయ్యప్ప స్వామిఅలయ అర్చకులు అశోక్ శర్మ ల కరకమములచే గణపతి ,సుబ్రహ్మణ్యం కలిశ, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు ,అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం,అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు అలరించాయి. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు. 18 మెట్లలకు ప్రత్యేక పుజలు చేసీ కర్పూరం వెలిగించారు. ఈకార్యక్రమంలో గురు స్వాములు ఎలిగేటీ రమేష్,అంకతి భరత్ కుమార్,బండారి మారుతి ,సౌడల సంజివ్,జిందం శ్రీనివాస్,అరె రమేష్,పుప్పాల రాజేష్,గడ్డం పురుషోతం,పత్తిపాక దామెధర్ ,సోమ ప్రవిణ్ ,దేశెట్టి రమేష్,బాజవేని







వెంకటేష్ అయ్యప్ప స్వామి దీక్ష పరులు,మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.







## గోధూరు వాసికి డాక్టరేట్ అవార్డు




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోధుర్ గ్రామానికి చెందిన బూరం సంజీవ్ సీనియర్ జర్నలిస్టుకు టోలాస మెక్సికో (అమెరికా) యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డును అదివారం 14వ తేదీన ఔరంగాబాద్‌లో ప్రధానం చేసింది. ఈమేరకు బూరం సంజీవ్ గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్ట్ వృత్తిలో కొనసాగుతూ ప్రజా సమస్యలపై అనేక కథనాలు రాసి ప్రజల పక్షన నిలవటం పట్ల గౌరవ డాక్టరేట్ అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం బూరం సంజీవ్ టీ యు డబ్ల్యు జే (ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఉన్నారు. ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్ రావడానికి కృషి చేసిన యూనివర్సిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ కాయితి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్,మెట్టుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్‌లో ఘనంగా అయ్యప్ప పడిపూజ



**చురకలు,విలేఖరి,వెల్గటూర్, డిసెంబర్ 15 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం విఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో గోలి వంశీ స్వామి 6 వ, పడి ఆధ్వర్యంలో సోమవారం శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం బ్రహ్మశ్రీ పెండ్యాల బాలకృష్ణగురుస్వామి,రాజేష్ గురుస్వామి మంత్రోశ్చరణల మధ్య ఘనంగానిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన అరటి మండపాల్లో గణపతి సుబ్రహ్మణ్య,అయ్యప్ప స్వాముల చిత్రపటాలనుంచి ప్రత్యేక పూజలతో పాటు అయ్యప్ప అభిషేకం,దివ్య పదునెట్టాంబడి పూజలను వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా భజన బృందం ఆలపించిన భక్తిగీతాలు అలరించాయి. ఈ కార్య క్రమంలో అధిక సంఖ్యలో అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లాకు సెమీ కండక్టర్ యూనిట్ ఇవ్వాలి

**-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 15 :** పెద్దపల్లి జిల్లాకు సెమీ కండక్టర్ యూనిట్ ఇవ్వాలని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ కేంద్ర మంత్రిని కోరారు. పెద్దపల్లి జిల్లాలో పరిశ్రమలు వస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఢిల్లీలో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తో భేటీ అయిన ఆయన ఎంపీ... సెమీ కండక్టర్ పరిశ్రమ ఇవ్వాలని వినతి పత్రం ఇచ్చారు. సెమీ కండక్టర్ ఇండస్ట్రీకి సరిపడా వనరులు, స్కిల్డ్ యూత్ జిల్లాలో ఉన్నారని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. గతంలోనే పెద్దపల్లికి సెమీ కండక్టర్ పరిశ్రమ రావాల్సి ఉన్నా... చంద్రబాబును సంతోష పెట్టేందుకే ఆంధ్రప్రదేశ్కు తరలించారని ఆరోపించారు. పెద్దపల్లి జిల్లాకు పరిశ్రమలు వస్తే యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. వెంటనే పెద్దపల్లి జిల్లాకు సెమీ కండక్టర్ ఇవ్వాలని గడ్డం వంశీకృష్ణ కోరారు.



# వైభవంగా ధనుర్మాస ఉత్సవం

**-నేటి మొదలు నెల రోజుల పాటు మార్గలి ఉత్సవాలు**

**-ముస్తాబైన శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయాలు**

**-విశేషంగా పూజలు అందుకోనున్న గోదాదేవి, శ్రీ వెంకటేశ్వర స్వామి**





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (15) :** వైష్ణవ సాంప్రదాయబదంగా నిర్వహించే దనురు మాస ఉత్సవాలు నెల రోజులపాటు ఆడంబరంగా జరుగుతాయి.పల్లె పట్టణం తేడా లేకుండా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఈ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించడం అనాదిగా వస్తోంది.సంక్రాంతికి ఒక నెల ముందు నుంచి ధనురు మాసం ప్రారంభమవు తుంది.హిందూ జీవన విధానంలో ప్రకృతిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు.పురాణ గ్రంధాల ఆధారంగా హిందూ కాలమాణిని ప్రకారం సనాతన ధార్మిక ఆచార వ్యవహారాలను క్రమం తప్ప కుండా భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. మొన్నటిదాకా కార్తీకమాసం పుజాకృతులు ముగించుకొని ధనుర్మాసం సైతంపూజలకు భక్తులు సన్నద్ధమయ్యారు.ఈనేపథ్యంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు జగిత్యాల జిల్లాలోని ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్,యామపుర్, వేములకుర్తి, ఇబ్రహీంపట్నం, వర్షకోండ, కోమటికోండపుర్ తదితర గ్రామలలో ఘణంగా జరుగుతాయి. దనురు మాసంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి అలయాలలో భక్తులు మార్గలి ఉత్సవాలలో ప్రత్యేక పుజలు నిర్వహించేందుకు ఉదయం 5 గంటలనుండి 9గంటలవరకు పాల్గొన్ని ప్రత్యేక పుజలు నిర్వహించనున్నారు. భక్తుల తాకిడి అలాయలు కిక్కిరిసి పోతాయి.

**హిందూ కాలమాణిని...**

హిందూ కాలమాణిని ప్రకారం చాంద్రమాన, సౌరమానాలు ముఖ్య మైనవి.చంద్రుడు ఏ నక్షత్రంలో ఉంటే దానినిబట్టి చాంద్రమానంను లెక్కిస్తారు. సూర్యుడు ఒక్కో రాశిని దాటడాన్ని బట్టిసౌరమానాన్ని లెక్కిస్తారు. సూర్యుడు. ప్రవేశించినసమయాన్ని సంక్రమణంపిలుస్తారు. ఆయా రాశు లలో సూర్యుడుఅనిసంచరించే కాలమును సార మానంఅంటారు. కర్కాటకంలో సూర్యుడుప్రవేశించే సమయాన్ని కర్కాటక సంక్రామణం అని కర్కాటక రాశిలో సూర్యుడు సంచరించే కాలాన్ని కర్కాటకంమాసం అంటారు. దనుస్సు రాశిలో ప్రవేశించిన సమయాన్ని ధనుస్సంక్రమణం అని పిలుస్తారు. కాగా దనస్సులో సూర్యుడుండే కాలం ధనుర్మాసం అంటారు.దేవతలకు ఉత్తరాయణం రాత్రి, దక్షిణాయనం పగలుగా భావించ బడుతోంది.ఉత్తరా యణానికి ముందు వచ్చే మాసం ధనుర్మాసం.







**ఆలయాల్లో భజనలు...**

ఈనెల రోజులు హరిదాసుల కీర్తనలతో ఆలయాలు,పల్లెలు సందడిగా కనిపిస్తాయి.గంగిరెద్దులను ఆడించే వారితోనూసందడిగా ఉంటుంది.ముంగిళ్లు ముగ్గులతో కనుల విందుగా ఉంటాయి.ధాన్యపు రాశులను ఇండ్లకు చేర్చిన రైతులసంబరాలతో పల్లెలు సంక్రాంతి పండగకోసం ఎదురుచూస్తూ ఉంటాయి. ఈ ధనుర్మాసంలో ఉభయ సంధ్య లో ఇల్లు శుభ్రం చేసి దీపారాధన చేయడం వల్ల. మహాలక్ష్మి అనుగ్రహం లభిస్తుందట. దరిద్రం దూరం అవుతుంది. ప్రతి రోజు బ్రాహ్మ ముహూర్తంలో పారాయణం చేసిన వారు దైవాను గ్రహానికిపాత్రులగుట తథ్యమని శాస్త్రప్రవచనాలు చెబుతున్నాయి.

**నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు..**

అన్నివేంకటేశ్వర ఆలయంలో డిసెంబర్ 16 మొదలుకొని జనవరి 14 మకర సంక్రాంతి వరకు నెల రోజులపాటు వైష్ణవ సాంప్రదాయంలో గోదా దేవి అమ్మవారి విశిష్టతను గూర్చి మొదటి పార్శం మొదలుకొని 30 పార్శలతోపాటు గోవింద నామాలు అమ్మవారి కథపురణంను ఆర్చకులు విధిగా భక్తులకు వివరిస్తారు. ఈనెల రోజుల్లో ఒక్కరోజు అలాయలలో వారి సమయనుకులంగా గోదాదేవి శ్రీవేంకటేశ్వరస్వామి వారికి కల్యాణం నిర్వహిస్తారు.భక్తులు అన్నప్రసాధ వితరణ చేస్తారు.అలాయలలో భక్తుల రాకతో కిక్కిరుస్తాయి.

**గోదాదేవి చరిత్ర పాఠణం ఓఘట్టం**

**- మంత్రరాజం శ్రీనివాసాచార్యులు, అర్చకులు-వేములకుర్తి**

గోదాదేవి అమ్మవారి చరిత్ర ఘట్టం.ప్రతిరోజు అమ్మవారిచరిత్రను





నెలపాటు భక్తులకు వివరించడంతో శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి యేడు మార్గలి ఉత్సవాలు జరుపు కోవడం ఆనవాయితి.స్వామి వారిని దర్శించుకోవటం కోసం వందల సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి వారికి ప్రత్యేక పుజలు నిర్వహిస్తారు.

## సంఘం నాయకులు జిపీఫ్ ఇప్పించే పరిస్థితిలో లేరా



**చురకలు విలేఖరి, కరీంనగర్,డిసెంబర్ 15 :** రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించిన జిపిఎఫ్ ఖాతాలో ప్రతినెల ప్రభుత్వ ఉద్యోగులు తన వేతనంలో నుండి కొన్ని డబ్బులు ప్రభుత్వం జిపిఎఫ్ ఖాతాలో జమ తీసుకుంటారని అవసరాల నిమిత్తం ఆ డబ్బులను తీసుకోవడానికి ఎప్పుడైనా అవకాశం ఉంటుంది ఉదాహరణలు బ్యాంకు లాగా కానీ మా డబ్బులను కూడా ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే పరిస్థితులు లేదా ఈ యొక్క జిపిఎఫ్ ఖాతాలో ఉన్న డబ్బులను ఇప్పించడానికి ఇప్పుడు ఉన్న సంఘ నాయకులు కూడా జిపిఎఫ్ డబ్బులను ఇప్పించే పరిస్థితిలో లేరా అని తెలంగాణ బి సి ఎస్ సి ఎస్ టి మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈరోజు సంఘ నాయకులు ప్రశ్నించారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన వేతనములో నుండి ప్రతినెల కొన్ని వేల రూపాయలను జిపిఎఫ్ ప్రభుత్వ ఖజానా ఖాతాలో జమ చేసుకుంటారు. అవసరం ఉన్నప్పుడు జిపిఎఫ్ డబ్బులను లోన్ పద్ధతిలో తీసుకుంటారు లేక వాళ్ళు జమ చేసుకున్న జిపిఎఫ్ ఖాతా డబ్బులు విత్ డ్రా చేసుకుంటారు ఎందుకంటే అవసరం బిడ్డ పెళ్లి నివస స్థలాలు ఇండ్లు కొనుగోలు లేక కుమారునికి ఏదైనా వ్యాపారం పెట్టించడానికి లేక తన తల్లిదండ్రులను అనారోగ్యాలకు గురి అయినప్పుడు ప్రైవేటు హాస్పటల్లో ట్రీట్మెంట్ ఇచ్చేటప్పుడు దానికి ఖర్చు అయ్యే డబ్బులను తన సొంత జిపిఎఫ్ ఖాతాలో జమ చేసుకున్న డబ్బుల నుండి విడ్రా చేసి ఈ అవసరాల నిమిత్తం వాడుకోవడానికి అవకాశం ఉంటుంది ఇలాంటి సమయంలో అవసరం ఉన్న డబ్బులు ఆ ఉద్యోగికి ఇబ్బందులు లేక ఉండడానికి ప్రతి ఉద్యోగి పత్తి నెల తన జిపిఎఫ్ ఖాతాలో తన నెల వేతనంలో నుండి కొన్ని వేల రూపాయలను జిపిఎఫ్ ఖాతాలో జమ్ము చేసుకుంటుంటారు.మన దేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు నుండి ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగి తను జమ చేసుకున్న జిపిఎఫ్ ఖాతా డబ్బుల నుండి విడ్ర చేసుకునే అవకాశం ఉండే కానీ ఏ రోజు ఉద్యమాలు చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కావాలని పోరాటం చేశాము అప్పటినుండి ఇప్పటివరకు ప్రతి ఒక్కరి ఉద్యోగి సమస్య పరిష్కారం అవుతుందని ఉద్యోగుల ఆశపడ్డారు సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నుండి తెలంగాణ రాష్ట్రం నూతనముగా ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగుల కు సంబంధించిన చాలా మట్టువరకు సమస్యలు పరిష్కారం కావడం లేదు ఇప్పుడు ఉన్న ఉద్యోగ సంఘ నాయకులు ప్రతిసారి అధికారులకు మంత్రులకు ప్రతి ఒక్కరికి కలిసి ఎన్ని రిప్రజెంటేషన్లు ఇచ్చినప్పటికీ కూడా సమస్యలు ఇప్పటివరకు పరిష్కారం కాకపోవటం చాలా బాధాకరమైన విషయం అని తెలంగాణ బిసిఎస్సి ఎస్టి మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు ఒక్కొక్క ప్రభుత్వ ఉద్యోగి 35 సంవత్సరాలు పనిచేసే పదవి విరమణ పొందిన తర్వాత పెన్షన్ తో పాటు తను చేసిన సర్వీస్ను బట్టి అతనికి రావాల్సిన అన్ని రకాల బకాయి ఏరియర్స్ కూడా ఇప్పటివరకు ఇచ్చే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదా దాదాపు పతి డిపార్ట్మెంట్లకు నుండి పదవి విరమణ పొందిన ఉద్యోగులు వారికి రావాల్సిన బకాయిల నుండి మా బకాయిలు ఇంకా ఎప్పుడు వస్తాయని ఇప్పుడు ఎదురు చూస్తూనే ఉన్నారు అసలు దీనికి కారణం ఏంటిది అర్థం అవటం లేదు కనుక ఇప్పటికైనా మన తెలంగాణ ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని ఇప్పటికైనా ఉద్యోగులకు సంబంధించిన అన్ని రకాల సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు ఉద్యోగ సంఘాలు ప్రతిరోజు బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్న మంత్రులను అధికారులను కలిసి తమ వంతు ఒత్తిడి తీసుకొని వచ్చి ఉద్యోగుల సమస్యలతో పాటు ఉద్యోగులకు రావాల్సిన అన్ని రకాల బకాయి బిల్లులను మరియు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించిన అన్ని రకాల బకాయి ఏరియర్స్ బిల్లులను కూడా వెంటనే ఇప్పించడానికి చొరవ తీసుకోవాలని మీ అందరికీ తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరఫున విజ్ఞప్తి చేస్తున్నాను అని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలిపారు.

# అలరించిన వెల్ బేబీ షో



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 15 :** సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక డిస్పెన్సరీ నందు సింగరేణి ఉద్యోగుల కుటుంబాల చిన్నారులకు నిర్వహించిన వెల్ బేబీ షో పోటీలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొనడం చాలా సంతోషకరమన్నారు.సింగరేణి ఉద్యోగుల కుటుంబాల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబాల చిన్నారులను ఆరోగ్యకరమైన వాతావరణంలో పెంచడాన్ని ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమాలను గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహిస్తుందన్నారు.పిల్లలకు వారి చిన్నతనం నుంచే కుటుంబ బంధాలపై అవగాహన కల్పించాలని,క్రమశిక్షణతో పాటు మంచి అలవాట్లు నేర్పిస్తే భవిష్యత్తులో రాణిస్తారన్నారు.పిల్లల అల్లరిని,ఏడుపును తగ్గించడం కోసం తల్లిదండ్రులు సెల్ ఫోన్ ఇవ్వడం మంచి పద్ధతి కాదన్నారు.పిల్లలను ప్రకృతికి దగ్గరగా పెంచేలా చూడాలని సూచించారు.ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన చిన్నారులకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు ఈనెల 23న నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు.కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు ఎన్.అలివేణి సుధాకరరావు,గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డాక్టర్లు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, శ్రీనివాస్, పద్మ, సేవా కార్యదర్శి ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణకు సహకరించండి : జిఎం ఆర్.జి-త్రీ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 15 :** ప్రజాభిప్రాయ సేకరణకు పరిసర ప్రాంతాల ప్రజలు సహకరించాలని రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అన్నారు.సోమవారం జిఎం కార్యాలయంలో నూతనంగా ఎన్నుకోబడ్డ పరిసర ప్రాంతాల గ్రామ సర్పంచులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 19న స్థానిక జేఎన్టీయూహెచ్ మంథని కళాశాల క్రీడా మైదానం నందు రామగుండం కోల్ మైన్ పై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నామని, కావున పరిసర ప్రాంత ప్రజలు పాల్గొనాలని కోరారు.నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులను శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.తదుపరి ప్రజాభిప్రాయ సేకరణకు ఆహ్వానపత్రికను అందజేశారు.కార్యక్రమంలో పరిసర ప్రాంత గ్రామసర్పంచులు వనిత సాయికుమార్, చిందం మహేష్, పల్లె ప్రతిమ పివి రావు,రజిత సుధాకర్,వనం రామచంద్ర రావు, భాగ్యలక్ష్మి కొమురయ్య, సురేష్ , ఎస్ఓటుజిఎం యం.రామ్మోహన్, పర్యావరణ అధికారి రాజారెడ్డి, అధికారులు బి.వి.సత్యనారాయణ, బి.టి. మురళీకృష్ణ, సుదర్శనం, ఐలయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసే కాంగ్రెస్సా? బెదిరింపుల బీఆర్ఎస్సా?

**-ఏదికావాలో ప్రజలు పంచాయతీ ఎన్నికల్లో తేల్చుకోవాలి**

**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**

**-హుజురాబాద్ మండలంలో ప్రణవ్ పంచాయతీ ఎన్నికల ప్రచారం**




**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 15 :** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని,తద్వారా గ్రామాల అభివృద్ధికి ముందుకు రావాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. హుజూరాబాద్ మండలం మాందాడిపల్లి, రాజపల్లి, పోతిరెడ్డిపేట, జూపాక, జమ్మికుంట మండలంలోని మడిపల్లి, వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని సోమవారం అయన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు,గ్రామస్థులు బాణాసంచాతో,డప్పు చప్పుళ్ళతో, నృత్యాలతో మంగళ హారతులతో స్వాగతం పలికారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ..పదేళ్లు అధికారంలో ఉండి గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించకుండా ఎన్నికలు రాగానే అభివృద్ధి గురించి బీఆర్ఎస్ పార్టీ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, బెదిరింపు రాజకీయాలు చేయడం తప్ప కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏం లేదని,కార్యకర్తలపై బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని అండగా నిలబడతామని అన్నారు.మాజీ మంత్రి, మల్కాజిగిరి ఎంపీ ఈటల ఈ ప్రాంతంలో ఒక్కసారి ఓడిపోతే వెంటనే పక్క ప్రాంతానికి వెళ్లారని అలాంటి నేత ఇక్కడ అవసరమా?అని ప్రశ్నించారు. తట్టెడు మట్టి తీయని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి రాబోయే మూడేళ్లలో ఏం చేస్తాడని,బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే ఏం ఉపయోగం ఉంటుందని,గ్రామానికి మంచి చేసే నాయకులను ఎన్నుకోవాలని అప్పుడే ఊరు అభివృద్ధి జరుగుతుందని అన్నారు.17న మూడోవిడత పోలింగ్ లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపిక



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ డిసెంబర్ 15 :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో అండర్ -14 క్రికెట్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ డిస్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్గునూర్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అల్గునూర్ కు చెందిన బుర్ర మణిజ్యోతిక్ గౌడ్ సత్తా చాటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా బుర్ర మణిజ్యోతిక్ గౌడ్ ను అల్గునూర్ వాసులు, కోచ్ తదితరులు అభినందించారు.

## ప్రవీణ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బాబుమియా



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, డిసెంబర్ 15 :** ఇటీవల తో మృతి చెందిన చందాపూర్ గ్రామ వాస్తవ్యులు జూల ప్రవీణ్ కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయాన్ని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బాబు మీ అందజేశారు. రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహమ్మద్ బాబూమియా 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వామి, సాయి, మరియు తపస్సుమ్ లు పాల్గొన్నారు.

## 22 ఏళ్ల పిన్న వయస్సు సర్పంచ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, డిసెంబర్ 15 :** పాలకుర్తి మండలం బంలా నాయక్ తండ సర్పంచ్ అతిపిన్న వయసుకురాలిగా గెలుపొందింది. రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం భామ్లునాయక్ తండా నుండి ఆదివారం నాడు గ్రామ రెండవ సర్పంచ్ గా ఎన్నికలలో గెలుపొందిన ఇస్లావత్ అఖిల జిల్లాలో పిన్న వయస్కురాలుగా నమోదు అయింది.22సంవత్సరాలు కూడా పూర్తిగా నిండని అఖిల తన ప్రత్యర్థిపై సుమారు 200ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం పట్ల తండాలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.అలాగే పసిబిడ్డతో ఇంటింటా ప్రచారం నిర్వహించి మంచి మెజార్టీతో విజయఢంకా మోగించిన తీరును పలువురు కొనియాడుతున్నారు.ఇటీవలె ఆమె కరీంనగర్ మహిళా డిగ్రీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పరీక్షలకు హాజరైనారు.

## మంత్రిని కలిసిన సర్పంచ్



**చురకలు విలేఖరి,జగిత్యాల, డిసెంబర్, 16 :** గొల్లపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్ గ్రామ సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది కన్నాపూర్ గ్రామపంచాయతీ ఏకగ్రీవమైనందున రాష్ట్ర ప్రభుత్వం నిధులు అలాగే తన వంతు గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# ఓసిఎం-1 సిహెచ్పీలో రక్షణ పక్షోత్సవాలు

**-అలరించిన లఘునాటిక**
**-సింగరేణి కళాకారుడు రాధాకృష్ణకు సన్మానం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 15 :** సింగరేణి 56వ రక్షణ పక్షోత్సవాలలో భాగంగా ఈ అండ్ ఎం అడిషనల్ జిఎం జి.కృష్ణమూర్తి నేతృత్వంలోని రక్షణ కమిటీ బృందం సోమవారం ఆర్జీ-3 ఏరియా ఓసిఎం-1 సిహెచ్పి ని సందర్శించింది. ఈ సందర్భంగా గనిపై ఏర్పాటు చేసిన సమావేశానికి ఓసిఎం-1 ప్రాజెక్ట్ అధికారి ప్రవీణ్ వి ఫాటింగ్, ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ ఓసిఎం-1 సిహెచ్పి అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తూ, గణనీయమైన స్థాయిలో డిస్పాచ్ చేస్తూ రికార్డ్ సృష్టించిందన్నారు. రక్షణ కమిటీ బృంద కన్వీనర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ సిహెచ్పి కార్మికులు గత కొన్ని సంవత్సరాలుగా అన్ని విభాగాలలో ఉత్తమ నైపుణ్యం కనపరుస్తున్నారని, ఇదే సంస్కృతిని కొనసాగిస్తూ రక్షణతో పని చేయాలని సూచించారు. అనంతరం గని కార్మికులు రాధాకృష్ణ, రమేష్, రాజు, జగదీష్, చంద్రపాల్ బృందం ప్రదర్శించిన లఘు నాటిక 'మన రక్షణ-మన బాధ్యత' ఆహూతులను ఆకట్టుకోగా, మహిళా కార్మికురాళ్ళు సిపిఆర్ చేయవలసిన విధానాన్ని ప్రదర్శించారు. కాగా ఈ సిహెచ్పి లో విధులు నిర్వహిస్తూ త్వరలో ఉద్యోగ విరమణ చేయనున్న సింగరేణి కళాకారుడు కొండ్ర రాధాకృష్ణను కళాకారులు, అధికారుల పక్షాన ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిహెచ్పి ఉన్నతాధికారి కాశీ విశ్వేశ్వర్ రావు, అధికారులు ఉదయ్ భాస్కర్, గని మేనేజర్ పాపయ్య, రక్షణాధికారి అజయ్ కుమార్, శ్రీనివాస్ తోపాటు అధికారులు, కార్మిక సంఘాల నాయకులు మురళీ కృష్ణ, డి.తిరుపతిరావు, జి.తిరుపతి, గంధం శ్రీనివాస్, కిషన్ నాయక్, సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## ఓ.సి.పి-2 ఉపరితల గనిలో

# 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 15 :** సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈనెల 8 నుండి 20 వరకు నిర్వహిస్తున్న 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని రామగుండం-3 ఏరియా లోని ఓసిపి-2 ఉపరితల గనిలో భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ సి. హెచ్. వెంకట రమణ, సభ్యులు పర్యటించారు.వారికి ముందుగా ప్రాజెక్ట్ అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ సి. హెచ్.వెంకట రమణ మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతపై ఏ మాత్రం అశ్రద్ధ వహించరాదని, అనుక్షణం అప్రమత్తతో ఉంటూ భద్రతతో విధులు నిర్వహిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని అన్నారు. గతంలో జరిగిన ప్రమాదాలు, సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని అన్నారు.తదుపరి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ఉద్యోగులందరికి భద్రతపై అవగాహన కల్పించడం కోసం ప్రతి సంవత్సరం ఈ భద్రతా పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, సూపర్వైజర్లు ఉద్యోగులకు భద్రత పట్ల మరింత అవగాహన కల్పించాలని కోరారు.అదేవిధంగా ఈ వార్షిక భద్రతా పక్షోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ ట్రేడ్ టెస్టులలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులకు బహుమతి ప్రధానం చేశారు.అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తనిఖీ బృందాన్ని, ఉద్యోగులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదనంతరం గని లోకి వెళ్లి పని స్థలాలలో చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించారు. వాటికి సంబంధించిన వివిధ రికార్డులను తనిఖీ చేశారు.కార్యక్రమంలో రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటు జిఎం యం. రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.శంకర్, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, సేఫ్టీ ఆఫీసర్ ఆసీఫ్ యాసిన్, తనిఖీ బృందం సభ్యులు కె.వెంకటేశ్వర రెడ్డి, ఎస్.ప్రవీణ్ కుమార్, ఎస్.నర్సింగ రావు, ఏ.భాస్కర్ రావు, డాక్టర్ మహిపాల్, ఎం.సాంబయ్య, టి.సత్య కిరణ్, బి.వెంకట్రామ్, పిట్ సెక్రెటరీలు ఎం.సురేష్, ఆర్.మనోహర్, సేఫ్టీ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి... గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

**-మద్దులపల్లి గ్రామంలో ఓటర్లను అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వెల్మ బలరాం రెడ్డి**



**చురకలు విలేఖరి పెగడపల్లి, డిసెంబర్ 15 :** జగిత్యాల జిల్లా పెగడ పల్లి మండలంలోని మద్దులపల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వెల్మ బలరాం రెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల 17న నిర్వహించే ఎన్నికల్లో ఓటు వేసి గ్రామ సర్పంచ్‌గా గెలిపించాలని ఓటర్లను వెల్మ బలరాం రెడ్డి అభ్యర్థించాడు.ఒక్క అవకాశం ఇచ్చి గ్రామ సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వెల్మ బలరాం రెడ్డి ఓటర్లకు తెలిపారు.

## ఎన్నికల ముందు మాటలు...
# అధికారంలోకి వచ్చాక "మోసాలు!"

**-కాంగ్రెస్‌పై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శలు**
**-వెంకట్రావుపల్లి, రాంపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే కౌశిక్ ఎన్నికల ప్రచారం**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 15 :** ఎన్నికల ముందు ప్రజలకు అడ్డగోలుగా హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కదాన్ని కూడా అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని, ప్రజలకు 420 హామీలు ఇచ్చి, 420లా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి పంచాయతీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ మండలం వెంకట్రావుపల్లి, రంగాపూర్లలో నిర్వహించిన రోడ్ షోలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అసాధ్యమైన, అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పాలన మొదలైన నాటి నుంచి రాష్ట్ర ప్రజలకు కష్టాలే మిగిలాయని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలతో రైతులను రాజుగా చేసి, తెలంగాణను అభివృద్ధి దిశగా నడిపించారని గుర్తు చేశారు. దేశానికి అన్నం పెట్టే స్థాయిలో తెలంగాణ రైతాంగాన్ని బలోపేతం చేసిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నింటినీ నిలిపివేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న పథకాలన్నీ బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించినవేనని స్పష్టం చేశారు. కళ్యాణ్ లక్ష్మి పథకంలో లక్ష 16 వేల రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడిచినా ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం కూడా రైతులు క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. మహిళలకు నెలకు రూ.2500, గ్యాస్ సిలిండర్‌పై రూ.500 సబ్సిడీ, వికలాంగులకు రూ.6000, వృద్ధులకు రూ.4000 ఇస్తామని చెప్పి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రంగాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ మద్దతుతో సర్పంచ్‌ను గెలిపిస్తే మిగిలి ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయడం తన బాధ్యతగా తీసుకుంటానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శంకరపట్నం మండలంలో గులాబీ హవా



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 15 :** శంకరపట్నం మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు రెండో విడతతో భాగంగా ఆదివారం జరిగాయి. మండలంలో 25 గ్రామ పంచాయతీలు ఉండగా మెజారిటీ సర్పంచ్ పదవులను బి ఆర్ ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ మూడు, బీజేపీ రెండు స్థానాలు కైవసం చేసుకుంది. కొత్తగట్టులో 439 ఓట్లతో బి ఆర్ ఎస్ బలపర్చిన అభ్యర్థి మాడ సుజాత రాజిరెడ్డి గెలుపొందారు. కేశవపట్నంలో ఇండిపెండెంట్ అభ్యర్థి రాజేంద్ర ప్రసాద్, తాడికల్లో ఈటల రాజేందర్ కుడిభుజం దొంగల రాములు సతీమణి, మండల బి ఆర్ ఎస్ నేత గంట మహిపాల్ సతీమణి ఇద్దరు ఓటమి చెందారు. మొలంగూర్ లో కాంగ్రెస్ రెబెల్ పూదరి రాజు గెలుపొందగా, మెట్పల్లిలో బిజెపి బలపర్చిన అభ్యర్థి కుమార్ యాదవ్ గెలుపొందడం గమనార్హం.

### స్వాతంత్ర్య పోరాటం నుండి

# తెలంగాణ వరకు మనమే ముందున్నాం : రఘునాథ్

**చురకలు ప్రతినిధి,పెద్దపల్లి డిసెంబర్ 15 :** తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హైకోర్టు సీనియర్ న్యాయవాది ఫార్మర్ తెలంగాణ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.రఘునాథ్ పెద్దపల్లి జిల్లా కోర్టును సందర్శించిన సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్ మరియు జనరల్ సెక్రటరీ కోటగిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత స్వతంత్రం కోసం జరిగిన పోరాటంలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమైంది అని, అలాగే తెలంగాణ స్వరాష్ట్ర సాధనకు జరిగిన ఉద్యమంలో కూడా న్యాయవాదులు కీలక భూమిక పోషించారని అన్నారు.సమాజంలో ఎక్కడ అన్యాయం జరిగినా ముందు వరుసలో నిలిచిన బాధితుల పక్షాన పోరాడే వారు న్యాయవాదులే కానీ అలాంటి న్యాయవాదులపై దాడులు ,హత్యలు ఎన్నో జరుగుతున్నా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణ చట్టం తేవడంలో నిర్లక్ష్యంగా ఉన్నాయని అన్నారు. నేను బార్ కౌన్సిల్ కి ఎన్నుకోబడ్డ తర్వాత మొట్టమొదటిగా చేసి పని న్యాయవాదుల రక్షణ చట్టం తెచ్చే వరకు వెనకడుగు వేసేది లేదని తెలిపారు. న్యాయవాదులకు ఇండ్ల



స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళలకు బార్ కౌన్సిల్లో రాజ్యాంగబద్ధంగా తగిన అవకాశాలు అందడం లేదని రాజ్యాంగబద్ధంగా మహిళలకు సముచిత స్థానం కల్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా 41 Aను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. 41 A దుర్వినియోగాన్ని కట్టడి చేయడంలో బార్ కౌన్సిల్ విఫలమైందని కాబట్టి 41 A దుర్వినియోగం చేయకుండా చర్యలు తీసుకుంటారని తెలిపారు. అదే విధంగా యువ న్యాయవాదులకు స్టైఫండ్ రూపంలో సహకారం అందించక పోవడం వలన చాలామంది వృత్తిలో నిలదొక్కుకోలేక కూలి పనులు చేసుకుంటున్నారని కాబట్టి యువ న్యాయవాదులకు ప్రోత్సాహంగా వృత్తిలో నిలదొక్కుకోవడానికి తగిన స్టైఫండ్ అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వెల్ఫేర్ స్టాంప్ రుసుం ఇతర రాష్ట్రాల్లో పోల్చుకుంటే మన రాష్ట్రంలో అత్యధికంగా 250 రూపాయలు చేయడం ద్వారా చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారు అన్నారు. పెన్షనర్ స్కీమ్ అనేది చనిపోయిన తర్వాత కాకుండా ముందస్తుగా అది న్యాయవాదుల అవసరానికి తగ్గట్లుగా తీసుకునే వెసులుబాటు కల్పించాలని న్యాయవాదులకు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడానికి శాశ్వత ప్రాతిపదికన శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇదే విధంగా న్యాయవాదుల సంక్షేమమే ప్రధాన జెండాగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్న నాకు రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో EC మెంబెర్ రమణ రెడ్డి, కల్చరల్ సెక్రటరీ ఉద్దాండ నవీన్, సీనియర్ న్యాయవాదులు వి. తిరుపతి రావు, కుడిక్యాల శ్రీధర్, శ్రీపతి సత్తయ్య, బాదం రమేష్, OU JAC రాష్ట్ర నాయకులు కోట శ్రీనివాస్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య, ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్, గాండ్ల మల్లేశం, యువ న్యాయవాదులు ,మహిళా న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




### స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత

# పోలింగ్‌కు ప్రజల సహకారం అవసరం

**-పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 15 :** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి రూరల్ పరిధిలోని రాఘవాపూర్, అప్పన్నపేట, పెద్ద కల్వల, సుల్తానాబాద్ మండలం, ఎలిగేడు మరియు పోత్కపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను పరిశీలించి, పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలతో మాట్లాడి ఎన్నికల సమయంలో శాంతి భద్రతలు కాపాడుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు.డీసీపీ మాట్లాడుతూ..... స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా,ప్రశాంత వాతావరణం లో పోలింగ్ జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని డీసీపీ గారు ప్రజలను కోరారు. పోలింగ్ రోజున తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా,నిష్పక్ష పాతంగా వినియోగించుకోవాలి. పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహి స్తున్న పోలీస్ మరియు ఎన్నికల అధికారులకు పూర్తి సహకారం అందించాలి.ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా సాగేందుకు బాధ్యతా యుతంగా ప్రవర్తించాలి.పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులుగా చేరడం, గొడవలు చేయడం లేదా ఉద్రిక్తత సృష్టించడం చేయరాదు.ఇతర ఓటర్లను భయ పెట్టడం,ప్రభావితం చేయడం లేదా ఓటు హక్కును అడ్డుకోవడం నేరమని పోలీసులు హెచ్చరించారు.మద్యం సేవించి పోలింగ్ కేంద్రాల వద్దకు రావడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారం,వదంతులు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదని సూచించారు.ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ మరియు పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ డీసీపీతో కలిసి పాల్గొన్నారు.

## మూడవ విడుత ఎన్నికలు జరిగే మండలాలలో 163 బిఎన్ఎస్ఎస్ అమలు

**-రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 15 :** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి లో ఈనెల 17- నాడు గ్రామ పంచాయతీ ఎన్నికలు ఫేజ్-III సందర్భంగా ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ ఉత్తర్వులు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా జారీ చేశారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మూడవ విడత సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల మండలాలలో మంచిర్యాల జోన్ పరిధిలో భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి మండలాలలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి పైన తెలియజేసిన ప్రాంతాలలో సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలులో ఉంటుంది.రామగుండం కమిషనరేట్ పరిధిలో 5 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రజలు గుమిగూడకూడదని, సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే చట్టబద్ధమైన సమావేశాన్ని నిర్వహించాలి. ఇట్టి ఉత్తర్వులు 15.12.2025 సాయంత్రం 05:00 గంటల నుండి 17.12.2025 ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయి ఫలితాలు వెల్లడి వరకు అమలులో ఉంటుంది. ఆదేశాలను ఉల్లంఘించే ఏ వ్యక్తి అయినా చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడును అని రామగుండం పోలీస్ కమీషనర్ తెలపడం జరిగింది.

## హుజురాబాద్ మాజీ సర్పంచ్ ప్రతాప శ్రీనివాస్‌కు మాతృ వియోగం

**-కన్నుమూసిన ప్రతాప లక్ష్మి**

**-పలువురి సంతాపం**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 15 :** హుజురాబాద్ మాజీ సర్పంచ్ ప్రతాప శ్రీనివాస్ మాతృమూర్తి ప్రతాప లక్ష్మి (80) సోమవారం సాయంత్రం కన్నుమూశారు. ప్రతాప శ్రీనివాస్ తండ్రి, లక్ష్మి భర్త దివంగత ప్రతాప చాందయ్య కూడా గతంలో హుజురాబాద్ సర్పంచ్ గా సేవలందించారు. ప్రతాప లక్ష్మి అంత్యక్రియలు మంగళవారం ఉదయం హుజురాబాద్ లో జరుగుతాయని ప్రతాప శ్రీనివాస్ తెలిపారు. కాగా ప్రతాప లక్ష్మి మృతికి పలువురు సంతాపం కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జిల్లాపరిషత్ సిద్ధిపేట సి ఈ ఓ సి రమేష్, తహసీల్దార్ పోతిరెడ్డి రవీందర్, ఎడిటర్ కేసరి వెంకటేశ్వర్ రావు, ఆవునూరి సమ్మయ్య, కోఆపరేటివ్ సబ్ రిజిస్ట్రార్ జలలొద్దీన్ అక్బర్ వొడ్నాల వెంకటనర్సయ్య, గౌరిశెట్టి సోమేశ్వర్, ఆడెపు సూర్యం, చొక్కారపు నర్సయ్య, తూముల వెంకట్ రెడ్డి, కేశిరెడ్డి నర్సింహా రెడ్డి, ఎల్ ఐ సి సతీషన్న, సబ్బని శివాజీ, వార్డెన్ హనుమంతు, బహునూతుల రవీందర్ నాయుడు, బండ రఘు, సబ్బని రవీందర్, గంగం ప్రవీణ్ రెడ్డి, క్యాస ఉపేందర్, గోగుల స్తబ్ద ప్రకాష్, ఇల్లందుల జానీ, కాజీపేట కృష్ణ ప్రసాద్, కరాటే రమేష్, చొల్లేటి శ్రీవాత్సవ, కేసరి మధుకర్, పాత్రికేయులు గడ్డం రాజిరెడ్డి, కోరెం సుధాకర్ రెడ్డి, అంజన్న, మామిడి రవీందర్, పరాంకుశం కిరణ్ కుమార్, బాబూరావ్, హర్షవర్ధన్, సత్యరాజ్, స్వామి, సతీష్ తదితరులు లక్ష్మి మృతికి సంతాపం కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

## శభాష్ వెలిచాల..

### కరీంనగర్లో 20 లో 11 మంది

# సర్పంచులను గెలిపించడం గ్రేట్..

**-ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఇన్చార్జి మంత్రి తుమ్మల కితాబు**



**చురకలు విలేఖరి,కరీంనగర్, డిసెంబర్, 15 :** కరీంనగర్ నియోజకవర్గంలో 20 గ్రామాలు ఉండగా అత్యధికంగా, 11 మంది కాంగ్రెస్ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించిన కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ను ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. కరీంనగర్ రూరల్ మండలం, కొత్తపల్లి మండలంలో 11 మంది కాంగ్రెస్ అభ్యర్థులు సర్పంచులుగా గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన రాజేందర్ రావును శభాష్ అని వారు అభినందనలు తెలిపారు. కరీంనగర్ నియోజకవర్గంలోని కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల్లో గెలిచిన 11మంది కాంగ్రెస్ సర్పంచ్లు, ఉప సర్పంచులు వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో హైదరాబాదులో సోమవారం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఘనవిజయం సాధించిన సర్పంచులు ఉప సర్పంచులకు వేం నరేందర్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సర్పంచులు ఉప సర్పంచ్ లు గ్రామాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకంతో సర్పంచులుగా ఉప సర్పంచులుగా గెలిపించారని వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అండగా నిలవాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో తమరి గెలుపునకు ప్రత్యేకంగా రాజేందర్రావు కృషి చేయడం అభినందనీయమన్నారు. అభ్యర్థులు విజయం సాధించే వరకు వెన్నంటే ఉండి గెలిపించే వరకు రాజేందర్ రావు వెన్నుదన్నుగా నిలవడం హర్షనీ యమన్నారు. గ్రామాల్లో దగ్గరుండి అందర్నీ సర్పంచులుగా గెలిపించిన రాజేంద్ర రావు పేరును నిలబెట్టాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని నిధులు మంజూరుకు పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. గ్రామాల్లో అత్యుత్తమంగా పనిచేస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా సర్పంచులను ఉపసర్పంచులను ముఖ్యమంత్రి సలహాదారు ఇంచార్జ్ మంత్రి కి రాజేంద్ర రావు పరిచయం చేశారు. 20 రోజులపాటు కరీంనగర్ నియోజకవర్గంలో గ్రౌండ్లో ఉండి 11 మంది సర్పంచులుగా గెలిపించేందుకు అహర్నిశలు కృషి చేశానని రాజేందర్ రావు వారికి వివరించారు. గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుకు మంచి స్పందన లభించిందని పార్టీ గ్రాఫ్ పెంచేందుకు తన శక్తుల కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోను ఇదే స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తామని వారికి రాజేందర్ రావు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల సర్పంచ్ నిమ్మల అంజయ్య, ఉపసర్పంచ్ గసికంటి కుమార్, చేగుర్తి సర్పంచ్ భాషవేణి సరోజన మల్లేష్ యాదవ్, ఉప సర్పంచ్ గాలిపెల్లి రవీందర్, నల్లగుంటపల్లి సర్పంచ్ వడ్లూరీ అంజయ్య, చర్లబుత్కూర్ సర్పంచ్ కూర నరేష్ రెడ్డి, దుబ్బపెల్లి సర్పంచ్ మోతే ప్రశాంత్ రెడ్డి, శ్రావణపల్లి సర్పంచ్ బోగొండ ఐలయ్య, ఫకీర్ పేట సర్పంచ్ బొద్దుల విజయ లక్ష్మీనారాయణ, జూబ్లీ నగర్ సర్పంచ్ సుద్దాల కమలాకర్ ఎలబోతారం సర్పంచ్ తిప్పట్ల రాజు, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చొప్పరి సారమ్మను గెలిపించండి..

# గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..



**-ఎంపీ ఈటల**

**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 15 :** హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం వీణవంక మండలంలో బేతిగల్ గ్రామంలో బిజెపి బలపరిచిన చొప్పరి సారమ్మ సారయ్య కత్తెర గుర్తుకు ఓటు చేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎంపీ ఈటల రాజేందర్ ఓటు వేయాలని ప్రజల విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ సారయ్య నాతో పాటుగా ఉద్యమంలో పాల్గొన్న బిడ్డ ఎన్నడూ అటూ ఇటూ కదలకుండా నా వెన్నంటే నడిచారు. 25 ఏళ్ల నా గెలుపులో భాగస్వామ్యమైన వెంకట స్వామిని గెలిపించడానికి ఇక్కడికి వచ్చాను. విద్య, వైద్యం,గ్రామ అభివృద్ధి పనులు ఏమున్నా సారయ్య తోడుగా ఉండి మీకు చేయిస్తామని మాట ఇవ్వ డానికి వచ్చాను. ఆయన్ని గెలిపిం చాలని మీ బిడ్డగా కోరుతున్నాను. గ్రామపంచాయతీలో కేంద్ర నిధులతో గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను సీనియర్ సిటిజన్‌లు

# సద్వినియోగం చేసుకోవాలి




**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల**

**-సీనియర్ సిటిజన్‌ల లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ప్రారంభించిన జిల్లా జడ్జి**

**చురకలు ప్రతినిధి (పెద్దపల్లి,) డిసెంబర్ 15 :**

లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సీనియర్ సిటిజన్ లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాలలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ, జిల్లా న్యాయ సేవ ప్రాధికార సంస్థ పెద్దపల్లి ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి సోమవారం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ప్యానల్ న్యాయవాదులు ఎస్. అశోక్ కుమార్, లీగల్ వాలంటరీ ఎస్. మల్లేష్ అందుబాటులో ఉంటారని, పిల్లలతో సమస్యలు ఎదుర్కొంటున్న వృద్ధ తల్లిదండ్రులు ఇక్కడ తమ ఫిర్యాదులు నమోదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ఎఫ్ ఆర్ ఓ స్వర్ణలత, న్యాయ సేవ ప్రాధిక సంస్థ అధికారులు శేఖర్, అశోక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగట్టు దేవాలయ

# రాజగోపురం నిర్మాణానికి మరిన్ని విరాళాలు

**-దాతలను అభినందించిన పాలకవర్గం**





**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్) :** శంకరపట్నం మండలం కొత్తగట్టులోని ప్రసిద్ధ శ్రీ మత్స్య గిరింద్రస్వామి దేవాలయ రాజగోపురం నిర్మాణానికి పలువురు దాతలు విరాళాలు సోమవారం అందజేశారు. కొత్తగట్టు గ్రామానికి చెందిన చౌదరి ఎల్లయ్య రూ. 55,116, మీస రవీందర్ అతని తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ. 50,116 విరాళంగా పాలకవర్గానికి అందజేశారు. కాగా దాతలను ఆలయ చైర్మన్ కోరెం రాజిరెడ్డి,ధర్మకర్తలు మొకిరాల లక్ష్మణ రావు, మీస రవీందర్, తాడిచర్ల తిరుపతి,ఎడ్ల తిరుపతి,రామగిరి తిరుమల,కత్తెరమల్ల రత్నం తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ కోరెం రాజిరెడ్డి మాట్లాడుతూ.. రాజగోపురం పనులకు వేగంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని, భక్తులు సహకరించాలని కోరారు. మాఘమాసం లో జరిగే బ్రహ్మోత్సవాలలోపు రాజగోపురం నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.